

బెంగళూరు, న్యూస్‌లైన్: పెప్సీ కంపెనీ మొదటిసారిగా తయారుచేసిన నింబూజ్ అనే కొత్త రకం కూల్‌డ్రింక్‌ను సోమవారం బెంగళూరులో కన్నడ హీరో పవర్‌స్టార్ పునీత్ రాజ్‌కుమార్ మార్కెట్‌లోకి విడుదల చేశారు. నిమ్మరసంతో ఉన్న ఈ జ్యూస్ ఆరోగ్యానికి మంచిదని, ఇది చాలా బాగుందని పునీత్ రాజ్‌కుమార్ అన్నారు. ఈ కూల్‌డ్రింక్ పెట్ బాటిల్స్, టెట్రాప్యాక్, గ్లాస్ బాటిల్స్ అందుబాటులో ఉంటుందని వివరించారు.